ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం
సంక్షిప్తి

భాషా సాంస్కృతిక శాఖ - 08-04-2016 న "దుర్ముఖి" నామ సంవత్సర ఉగాది ఉత్సవాల నిర్వహణ - హంస మరియు ఉగాది పురస్కారాల ఎంపిక - సలహామండలి ఏర్పాటు - ఉత్తర్వులు జారీ

యువజనాభ్యుదయం, పర్యాటక మరియు భాషా సాంస్కృతిక శాఖ

జి.ఓ.ఆర్.టి.సంఖ్య.98 తేది. 29-03-2016

క్రింది వాటిని పరిశీలించండి

సంచాలకులు, భాషా సాంస్కృతిక శాఖ వారి లేఖ సంఖ్య ఎ2/291/2016, తేది.01-03-2016

ఉత్తర్వు:

సంచాలకులు, భాషా సాంస్కృతిక శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు సూచికలోని లేఖ ద్వారా 08-04-2016 న "దుర్ముఖి" నామ సంవత్సర ఉగాది ఉత్సవాలు నిర్వహించవలెనని, ఈ సందర్భంగా భాషా సాంస్కృతిక శాఖ హంస పురస్కారాలు ప్రధానం చేయవలసిఉందని తెలిపినారు. ఈ పురస్కారాలకు నగదు బహుమతి, హంస ప్రతిమ, శాలువా మరియు ప్రశంసా పత్రము ప్రభుత్వ పక్షాన ఇవ్వవలెను. ఈ పురస్కారాలు 1. సాహిత్యం, 2. సంగీతం, 3. నృత్యం, 4. చిత్రలేఖనం, 5. శిల్పం, 6. నాటకం, 7. జానపదం, 8. మిమిక్రీ, 9. అవధానంలోను మరియు ఉగాది పురస్కారాలు 1. సాహిత్యం, 2. సంగీతం, 3. నృత్యం, 4. చిత్రలేఖనం, 5. శిల్పం, 6. నాటకం, 7. జానపదం, 8. మిమిక్రీ, 9. అవధానం, 10. వైద్యం, 11. ఇంద్రజాలం & మూకాభినయం, 12. హరికథ & బుర్రకథ, 13. జర్నలిజం, 14. సామాజిక సేవ మరియు 15. కమిటీ సిఫార్సు చేసిన ఇతర సేవా రంగాలకు ఇవ్వవలెను. హంస మరియు ఉగాది పురస్కారాలకు కమిటీని నిర్ణయించవలసిందిగా సంచాలకులు, భాషా సాంస్కృతిక శాఖ కోరినారు.

2. ఈ విషయంపై దిగువ తెలిపిన సభ్యులతో హంస మరియు ఉగాది పురస్కారాల కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ అధ్యక్షులు
ఉపసభాపతి, ఆంధ్రప్రదేశ్ శాసనసభ

1) శ్రీ కూచిభట్ల ఆనంద్, చైర్మన్
కూచిపూడి నాట్యారామం సభ్యులు

2) శ్రీ వి.వి.వి. చౌదరి,
శాసన మండలి సభ్యులు సభ్యులు

3) **ఆచార్య కొలకలూరి ఇనాక్** సభ్యులు
మాజీ వైస్ ఛాన్స్‌లర్, రచయిత

4) **పద్మశ్రీ శ్రీమతి శోభానాయుడు**
ప్రముఖ కూచిపూడి నాట్యగురువు సభ్యులు

5) పద్మశ్రీ యల్లా వెంకటేశ్వరరావు
ప్రముఖ మృదంగ విద్వాంసుడు సభ్యులు

6) **డా॥ పరుచూరి గోపాలకృష్ణ**
చలనచిత్ర రచయిత సభ్యులు

7)	**ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి** ప్రముఖ రచయిత	సభ్యులు
8)	శ్రీ **పాట్లూరి హరికృష్ణ** ప్రముఖ భాషా సేవకులు	సభ్యులు
9)	శ్రీ **టి.వెంకట్రావు** చిత్రకారుడు	సభ్యులు
10)	శ్రీ **గుమ్మడి గోపాలకృష్ణ** ప్రముఖ నటులు	సభ్యులు
11)	శ్రీ శివనాగిరెడ్డి శిల్పి	సభ్యులు
12)	శ్రీ అన్నవరపు రామస్వామి ప్రముఖ వయోలిన్ విద్వాంసులు	సభ్యులు
13)	శ్రీ పెద్ది రామారావు, ప్రముఖ నటులు	సభ్యులు
14)	**డా॥ డి. విజయ్ భాస్కర్** సంచాలకులు, భాషా సాంస్కృతిక శాఖ	సభ్యులు, కన్వీనర్

(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నరు గారి ఉత్తర్వుల మేరకు వారి పేరు మీదుగా జారీ చేయడమైనది)

నీరభ్ కుమార్ ప్రసాద్

ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి

సంచాలకులు, భాషా సాంస్కృతిక శాఖ, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు
సంబంధిత సభ్యులకు (భాషా సాంస్కృతిక శాఖ ద్వారా)

//ఉత్తర్వుల మేరకు పంపడమైనది//

విభాగాధికారిణి